క్లుప్తంగా

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



కోవూరు : విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గ ప్రజలు, అధికారులతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రసన్న ఆదివారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ చవితి సందర్భంగా అందరి గృహాల్లో సంతోషం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.

తపాలా ఉద్యోగుల డివిజన్ సెక్రటరీగా మహేష్



నెల్లూరు(మినీబైపాస్): గ్రామీణ తపాలా ఉద్యోగుల నెల్లూరు డివిజన్ కార్యదర్శిగా గుంద్రా మహేష్, ప్రెసిడెంట్‌గా పెంచలయ్య ఎన్నికయ్యారు. ఆలిండియా జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, గ్రూప్ – సీ సెక్రటరీ వెంకయ్య, సభ్యుల ఆమోదంతో వీరిని ఎంపిక చేశారు.

యూపీహెచ్‌సీలో పరిశీలన



నెల్లూరు(సెంట్రల్): వేదాయపాళెంలోని యూపీహెచ్‌సీని ఏడీఎంహెచ్‌ఓ ఖాదర్‌వలీ ఆదివారం పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వలంటీర్లకు ఇచ్చిన యాప్‌పై పలు సూచనలు చేశారు.

గొలగమూడికి సాయి భక్తుల పాదయాత్ర

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని సాయిదర్బార్ అద్దాల మందిరం నుంచి గొలగమూడికి పాదయాత్రను భక్తులు ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా మందిర చైర్మన్ మధుసాయి మాట్లాడారు. సాయిమాలధారణ మండల దీక్ష, షిర్డీ యాత్రను చేపట్టనున్న సందర్భంగా 300 మందికిపైగా భక్తులు గొలగమూడికి పాదయాత్రను చేపట్టారని వివరించారు. అనంతరం మహాప్రదక్షిణ ద్వారా వెంకయ్యస్వామిని దర్శించుకొని.. పట్టువస్త్రాలు, పూలమాలలను సమర్పించారు. వెంకయ్యస్వామి ఆశ్రమ కమిటీ సభ్యులు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, వేమూరి కిశోర్, శ్రీధర్, నాగార్జుననాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయశర్మ సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న పెంచలయ్య

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని అన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతీ సమాజ మాజీ కార్యదర్శి ఆంజనేయశర్మ సంతాప సభను ఆదివారం నిర్వహించారు. రాజీయాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రమణయ్య, నారాయణ, గిరిజాలక్ష్మి, మల్లెల శ్రీహరి, శ్రీనివాసులు, రమణయ్య, సుబ్రహ్మణ్యంయాదవ్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్ఎస్ఏ కార్యవర్గ సమావేశం

నెల్లూరు(దర్గామిట్ట): ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలోని అసోసియేషన్ జిల్లా భవనంలో ఆదివారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి పెంచలరెడ్డి అధ్యక్షత వహించారు. విజయవాడలో వచ్చే నెల ఒకటిన నిర్వహించనున్న రాష్ట్ర రెవెన్యూ కౌన్సిల్ సమావేశానికి డిప్యూటీ కలెక్టర్ నుంచి ఆఫీస్ సబార్డినేట్లు, జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. పదోన్నతులు కల్పించిన కలెక్టర్, జేసీ, జిల్లా రెవెన్యూ అధికారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం వివిధ అంశాలపై తీర్మానం చేశారు. జిల్లా కార్యదర్శి డానియెల్ పీటర్ రావు, అసోసియేషన్ ప్రెసిడెంట్, కోశాధికారి సతీష్, శేషయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జై గణేశా.. జైజై గణేశా



పొదలకూరు : క్రేన్ సాయంతో ట్రాక్టర్‌లోకి ఎక్కిస్తున్న వినాయక విగ్రహం



కోవూరులో భారీ గణనాథుల విగ్రహాలు

- కోలాహలంగా గణపయ్య ప్రతిమల తరలింపు

పొదలకూరు : వినాయక చవితి పర్వదినం సందర్భంగా పొదలకూరు పట్టణం నుంచి గణపయ్య ప్రతిమలను గ్రామాలకు ఆదివారం కోలాహలంగా తరలించారు. పట్టణంలోని నెల్లూరు రోడ్డు, పద్మావతి నగర్‌లలో వినాయక విగ్రహాలను తయారు చేశారు. ప్రతి ఏటా మాదిరిగానే భక్తులు విగ్రహాలను భక్తిశ్రద్ధలతో తరలించుకు వెళ్లారు. ఇందు కోసం క్రేన్లను ఉపయోగించి బొమ్మలు దెబ్బతినకుండా గ్రామ గ్రామాల నుంచి భక్తులు ఆటోలు, ట్రాక్టర్లను తీసుకొచ్చి తరలించుకుని వెళ్లారు. భక్తులు పోటీపడి అతిపెద్ద విగ్రహాలను సైతం కొనుగోలు చేసి తరలించారు. యువకులు గణేష్ మహరాజ్‌కి జై అంటూ భక్తిశ్రద్ధలతో గ్రామాలకు తరలించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా..

మండలంలోని ఇనుకుర్తి గ్రామానికి చెందిన రైతు అక్కెం రామకోటారెడ్డి ఇంటిలోనే మట్టి వినాయక ప్రతిమను తయారు చేసుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో అవసరమైన వారికి సైతం బొమ్మలను తయారు చేసి అందజేశారు.

చిట్టి గణనాథుల తయారీలో ప్రసిద్ధి


కోవూరు : కోవూరు నియోజకవర్గంలో ఏటా దాదాపు 100 కుటుంబాల వరకు వినాయకుని విగ్రహాల తయారులో నిమగ్నమై ఉంటారు. వీటిలో అనేక మంది చిట్టి గణనాథులను తయారు చేసి విక్రయాలు సాగిస్తుంటారు. మట్టి ముద్దలను ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్లుగా వివిధ కళాకృతులను తయారు చేస్తున్నారు. ముఖ్యంగా పక్క రాష్ట్రాల నుంచి కళాకారులు వచ్చి హస్త కళానైపుణ్యంతో బొమ్మలకు జీవం పోస్తున్నారు. కాగా కోవూరులోని ప్రతి వీధిలో వినాయక చవితి సందడి నెలకొంది. గతంలో ఊరికి ఒక బొమ్మ మాత్రమే పెట్టేవారు. ప్రస్తుతం ఒక ఊరిలో 10 నుంచి 20 బొమ్మలను ప్రతిష్టిస్తున్నారు. ఒక్కో బొమ్మ రూ.5 వేలు నుంచి రూ.50 వేల వరకు ఉంటోంది.

ట్యాబ్లెట్‌తో గణనాథుడు

మనుబోలు : వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలోని యాచవరం గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు ఆలూరు రాము ట్యాబ్లెట్‌పై బుజ్జి వినాయక ప్రతిమను చెక్కి అబ్బురపరిచాడు. గతంలో రాము తయారు చేసిన పలు సూక్ష్మ కళారూపాలు రాష్ట్రస్థాయిలో ప్రశంసలందుకున్నాయి.

రావిఆకుపై బొజ్జ గణపతి

ముత్తుకూరు : మండలంలోని నారికేళపల్లి పంచాయతీలో ఉన్న సుబ్బారెడ్డిపాళెం యూపీస్కూల్ తెలుగు పండిట్ సోమా పద్మారత్నం ఆదివారం రావి ఆకుపై బొజ్జ గణపయ్య చిత్రాన్ని రూపొందించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక చిత్రాన్ని ఆవిష్కరించారు. సకల గణాలకు అధినాయకుడైన మూషిక వాహనుడికి ప్రణామాలు చేశారు.



పొదలకూరు : పద్మావతినగర్‌లోని భారీ వినాయక విగ్రహం



ముత్తుకూరు : రావిఆకుపై మూషిక వాహనుడు



మనుబోలు : వేలిగోరుపై వినాయకుడు



పొదలకూరు : రైతు చేసిన మట్టి వినాయకుడు





అమ్మకానికి సిద్ధంగా వినాయక బొమ్మలు

అభివృద్ధికి మార్కెటింగ్ సహకారం

- సర్వేపల్లికి మార్కెటింగ్ శాఖ ద్వారా రూ.15.64 కోట్ల మంజూరు
- రోడ్లు, మార్కెట్ల నిర్మాణం
- మంత్రి కాకాణి చొరవ



పొదలకూరు నిమ్మమార్కెట్ యార్డులో నిర్మించిన దుకాణాలు

పొదలకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం మార్కెటింగ్‌శాఖ ద్వారా రూ.15.64 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో కొన్ని నిర్మాణ పనులు పూర్తి కాగా మరి కొన్ని జరుగుతున్నాయి. వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవ తీసుకుని నిధులను కేటాయించారు. పొదలకూరు మండలంలో రైతు బజార్ నిర్మాణానికి రూ.45 లక్షలు, నిమ్మమార్కెట్ యార్డులో 10 దుకాణాల నిర్మాణానికి రూ.73 లక్షలు, ఇదే మార్కెట్లో అదనంగా 14 దుకాణాల నిర్మాణానికి రూ.1.05 కోట్లు, ఏఎంసీ చైర్మన్ చాంబర్ నిర్మాణానికి రూ.30 లక్షలు, ముత్తుకూరులో చేపల మార్కెట్ ఏర్పాటుకు రూ.50 లక్షలు, వెంకటాచలంలో సీసీ రోడ్లు, భవన నిర్మాణం, ఏఎంసీ చైర్మన్ చాంబర్ నిర్మాణానికి రూ.కోటి, అనికేపల్లిలో చేపల మార్కెట్ ఏర్పాటుకు రూ.25 లక్షలు, నియోజకవర్గంలో ఏఎంసీ లింకురోడ్లకు రూ.5.15 కోట్లు, సర్వేపల్లి నియోజకవర్గంలో ఏఎంసీ పరిధి మండలాల్లో 199 గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రూ.6.21 కోట్లు మంజూరు చేయించారు. ఎన్నో ఏళ్లగా అభివృద్ధికి నోచుకోని మండలంలోని మొగళ్లూరు, బిదరవోలు తదితర బ్రాంచి రోడ్లు ఇప్పుడు నిర్మాణం పూర్తి చేసుకుని ఆయా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుఖవంతమైన ప్రయాణం సాగిస్తున్నారు. గ్రామాల్లోని పొలాల్లోకి రైతులు వెళ్లేందుకు సరైన రోడ్ల లేకపోవడం వల్ల గ్రావెల్ రోడ్ల నిర్మాణం కోసం కూడా నిధులను వెచ్చించారు.

మంత్రి కాకాణికి ఘన సత్కారం



మంత్రి కాకాణిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

నెల్లూరు(దర్గామిట్ట) : సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు వైఎస్సార్‌సీపీ నేత ఉప్పల శంకరయ్యగౌడ్‌తో పాటు పలువురు పార్టీ నేతలు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాకాణిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోటపల్లిగూడూరు వైఎస్సార్‌సీపీ నాయకులు చిల్లకూరు సుధీర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మన్నెం చిరంజీవిగౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం

మనుబోలు : మండలంలోని జట్లకొండూరు పంచాయతీ పరిధిలో కొండూరుసత్రంలో ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సిబ్బంది ఆదివారం సరిచేశారు. ఇక్కడ గత కొన్నేళ్లుగా విద్యుత్ తీగలు ఇంటి పైకప్పునకు దగ్గరగా ప్రమాదకరంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానికులు ఉపసర్పంచ్ ఆవుల తులసీరాం ఆధ్వర్యంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాలతో విద్యుత్‌శాఖ సిబ్బంది తీగలను సరిచేసి సమస్యను పరిష్కరించారు.



విద్యుత్ తీగలను సరిచేస్తున్న సిబ్బంది

ఘనంగా విశ్వకర్మ జయంతి

మనుబోలు : మనుబోలు మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ మండలాధ్యక్షుడు ఆలూరు రాము ఆచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు జగదీష్‌బాబు, ప్రసాద్ ఆచారి, చైతన్య, సుధాకర్, యుగంధర్, భానుందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న సంఘ నాయకులు

సోమిరెడ్డి రాజకీయం అవినీతిమయం



మాట్లాడుతున్న మందల వెంకటశేషయ్య

వెంకటాచలం : సోమిరెడ్డి రాజకీయ జీవితం అవినీతిమయమని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య అన్నారు. వెంకటాచలంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అడ్డంపెట్టుకుని సోమిరెడ్డి విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, సోమిరెడ్డి అవినీతి గురించి ప్రజలకు బాగా తెలియడంతో ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తున్నారని తెలియజేశారు. నీరు–చెట్టు, రైతు రథం పథకాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకోవడం వాస్తవం కాదానని ప్రశ్నించారు. నీటిపారుదల కాలువలకు సంబంధించి పనులు చేయకుండానే బిల్లులు దిగమింగిన హీనచరిత్ర సోమిరెడ్డికి ఉందనే విషయం జిల్లా వాసులకు తెలుసన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేస్తున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక సోమిరెడ్డి నీచరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నక్కలకాలువ పనులు ప్రారంభించడంతో ఓర్వలేకపోతున్నారని చెప్పారు. ఇడిమేపల్లి, రామదాసుకండ్రిగ రైతులకు సాగునీరందించేందుకు మంత్రి కాకాణి సొంత నిధులు వెచ్చించినట్లు తెలియజేశారు. కానీ సోమిరెడ్డి రైతులను అడ్డంపెట్టుకుని దోచుకోవడం తప్ప, రైతులకు ఎన్నడూ మేలు చేయలేదన్నారు. మిల్లర్ల దగ్గర ముడుపులు తీసుకుని రైతులకు మద్దతు ధర కల్పించకుండా సోమిరెడ్డి చేస్తే, మంత్రి కాకాణి రైతుల పక్షాన నిలబడి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించినట్లు తెలిపారు. సర్వేపల్లిలో జరిగే అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు కుట్రలు కొనసాగిస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ పచ్చబట్ల మస్తానయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొణిదెన మోహన్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు కొణిదెన విజయభాస్కర్ నాయుడు, చీకుర్తి నరసయ్య, వెంకటరమణయ్య, మందా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గౌడ సంఘ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులుగౌడ్

పొదలకూరు : జిల్లా గౌడ సంఘ ఉపాధ్యక్షుడిగా పొదలకూరు మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన వెంపులూరు శ్రీనివాసులుగౌడ్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు తోట ప్రభాకర్ వెల్లడించారు. జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికలో భాగంగా శ్రీనివాసులుగౌడ్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులుగౌడ్‌ను పలువురు అభినందించి సన్మానించారు.



శ్రీనివాసులుగౌడ్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

వసతిగృహంలో మోదీ జన్మదిన వేడుకలు

మనుబోలు : దేశ ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను మనుబోలులోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు, బాలుర వసతిగృహాల్లో బీజేపీ మండలాధ్యక్షుడు ఓడూరు శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బిస్కెట్లు, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ గత తొమ్మిదేళ్లుగా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేస్తున్నారన్నారు. 2024లో కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



విద్యార్థులకు బిస్కెట్లు అందజేస్తున్న శ్రీనివాసులురెడ్డి

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

కొడవలూరు : రైతు భరోసాకు దరఖాస్తు చేయని రైతులు వెంటనే చేసుకోవాలని ఏఓ లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేయని వారు సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని వీఏఏను సంప్రదించాలని సూచించారు. ప్రతి రైతుకూ ఆర్థిక భరోసా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

పోషకాహారం తప్పక తీసుకోవాలి

కొడవలూరు : గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారం తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి సూచించారు. మండలంలోని కొత్తవంగల్లు వడ్డిపాళెంలో పోషణ్ మహా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల్లో పోషకాలు లోపిస్తే ఆరోగ్యపరంగా తీవ్రమైన సమస్య ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా పోషకాలు పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.పద్మావతి, యు.వెంకటరమణమ్మ, పి.కామేశ్వరి, ఐ.విజయ తదితరులు పాల్గొన్నారు.



పోషక విలువలపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఇంజినీర్స్ డేను పురస్కరించుకొని మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఏపీ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. గోమతినగర్‌లోని కోటి ఇంద్రావతి కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్పీడీసీఎల్ మాజీ సీఎండీ గోపాల్‌రెడ్డి, జిల్లా సర్కిల్ ఎస్ఈ విజయన్ హాజరయ్యారు. అసోసియేషన్ నేతలు సుబ్బారావు, శేషారెడ్డి, హుస్సేన్‌ఖాన్, సన్యాసిరావు, వీరయ్యచౌదరి, నాగరాజు, సాయిసుధాకర్, ప్రసాద్, చంద్రశేఖరం, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.